
# నిరుపేద బాధిత కుటుంబానికి చేయూతనందించాలి

**● కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహబూబ్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే2:** నిరుపేద బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అమ్మాపురం గ్రామంలో కుటుంబ కలహాల కారణంగా ఇటీవల మృతి చెందిన కిన్నెర గుంశావళి (30) తన ఇద్దరు కుమారులైన కిన్నెర విలాస్ ( 5), కిన్నెర వికేష్ ( 3) చిన్నారులను ఉరివేసి అనంతరం తాను ఆత్మహత్య చేసుకోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపుమేరకు శనివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, రూ. 5 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేతనందించాలని కోరారు. అమ్మాపురం గ్రామానికి చెందిన గుంషావలి మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడుతూ కన్నబిడ్డలని కడతేర్చి తాను చనిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, కొందరు చిన్న వయసులోనే ఇలాంటి మత్తు మద్యపానం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు అలవాటై తొందరపాటు నిర్ణయాలు తీసుకుని కుటుంబాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటన వలన రోడ్డున పడిన గుంశావళి భార్య మరియు అతని కూతురును చూసి బాగోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, కర్కాల సర్పంచ్ ఎర్ర వెంకటరెడ్డి,మడిపల్లి గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి,మాచర్ల అరవింద్, రామ్మూర్తి , గూడెల్లి సోనసయ్య,బి. వెంకన్న యాదవ్, వల్లపు రాఘవులు, మహంకాల సంపత్, కృష్ణ యాదవ్, సిరిపాటి శివాజీ, తూర్పాటి శీను, గంధం శ్రీరాములు,భద్రయ్య, కళ్యాణి శ్రీనివాస్, సిరిపాటి వెంకన్న సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రెండు గేదెల మృతి





**తొలి అక్షరం/పెద్దవంగర మే 2:** మండల కేంద్రం లొ జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు గేదెలు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగింది బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద వంగరకు చెందిన బానోతు రాములు, బానోతు నెహ్రూ కు సంబంధించిన రెండు పాడి గేదెలను వ్యవసాయ బావి వద్ద నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో టీక్యా తండా శివారులో ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయమైన రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ. 90,000 వేలు ఉంటుందని రైతులు బోరున విలపించారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ గడ్డపై కాంగ్రెస్ వంచనను ఎండగడదాం



**తొలి అక్షరం/పెద్దవంగర మే 2:** రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ నమ్మకద్రోహంపై బీఆర్ఎస్ సమర శంఖంను విజయంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ మే 6న వరంగల్ రైతు సదస్సును విజయవంతం చేద్దాంరైతు ఏడుస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదాపంట పండితే రైతుకి లాభం లేదు ఇంత చేతకాని పాలన ఎందుకు చేస్తున్నారు అన్నారు రైతు కష్టానికి ధర లేకపోతే, ఆ ప్రభుత్వానికి విలువ ఏంటిరైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంద రైతులను మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వంవాగ్దానాలు కాదు రైతుకి జీవనం కావాలి రైతు చెమటే రాష్ట్రానికి బంగారంఢ దాన్ని కాపాడలేకపోతే సిగ్గు పడాలి అన్నారు పాలన అంటే పోస్టర్లు కాదు పొలాల్లో ఫలితం కనిపించాలిఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,మండల నాయకులు శ్రీరాం సుధీర్,సర్పంచ్ దంతాలపల్లి పరశు రాములు,మాజీ సర్పంచ్లు సల్దండి సుధాకర్,చింతల భాస్కర్,మాజీ ఎంపీటీసీ పసులేటి వెంకటరామయ్య, సుదగని రామ్మూర్తి,జాటోతు వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి,బొమ్మిడి కృష్ణ రెడ్డి,చిలుక బిక్షపతి,మాంకాళి యాకయ్య తదితరులు పాల్గొనారు.

# కార్మికుల రక్తంతో రాసిన చరిత్రే మేడే" హైదర్ నగర్‌లో ఎంసీపీఐ(యు) సభ అధ్యక్షులు తిరుమల శ్రీధర్

**చికాగో పోరాటాల జ్వాలలే ప్రపంచ కార్మిక హక్కులకు పునాది అని స్పష్టం**

**ఎనిమిది గంటల పని హక్కు కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులకు ఘన నివాళి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 2:** హైదర్ నగర్ అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో ఎంసీపీఐ(యు) సభ అధ్యక్షులు తిరుమల శ్రీధర్ మాట్లాడుతూ, మే 1 ప్రపంచ కార్మికుల ఐక్యత, పోరాటం, త్యాగాలకు ప్రతీకగా నిలిచిన చారిత్రక దినమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఈ రోజును కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం, కార్మికుల పోరాటాలకు ఇచ్చే గౌరవానికి నిదర్శనమని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన మహత్తర కార్మిక ఉద్యమాలను గుర్తు చేస్తూ, రోజుకు ఎనిమిది గంటల పని హక్కు కోసం కార్మికులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. ఆ ఉద్యమాలపై జరిగిన పోలీసుల కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయినా, వారి త్యాగం వృథా కాలేదని, అదే ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కుల సాధనకు మార్గదర్శకంగా మారిందని స్పష్టం చేశారు. 18891890 మధ్యకాలంలో మే 1ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా గుర్తించడం ద్వారా కార్మిక ఐక్యతకు కొత్త దిశ లభించిందని చెప్పారు. ఈ పోరాటాలు ఒక్క దేశానికి పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు ప్రేరణగా మారాయని పేర్కొన్నారు. 1919లో స్థాపించబడిన అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రపంచ కార్మికుల సంక్షేమం కోసం కీలకంగా పనిచేస్తోందని తెలిపారు. పని పరిస్థితులు మెరుగుపరచడం, న్యాయమైన వేతనాలు కల్పించడం, కార్మికుల హక్కులను రక్షించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలని వివరించారు. 1946లో ఐక్యరాజ్యసమితిలో భాగమైన ఈ సంస్థ అంతర్జాతీయ గుర్తింపు పొందిందని, సభ్య దేశాలు ప్రతి సంవత్సరం సమావేశాలు నిర్వహిస్తూ కార్మిక సమస్యలపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో



కార్యాలయాలు ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. చివరగా, "కార్మికుల త్యాగాల వల్లే మనకు వచ్చిన హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తిరుమల శ్రీధర్ పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే సమాజానికి బలమని, హక్కుల సాధనకు పోరాటమే మార్గమని ఆయన ఘాటుగా హెచ్చరించారు.

# కాంగ్రెస్ గ్రామ పార్టీ ఎన్నిక





**తొలిఅక్షరం/ నర్సింహులపేట.మే.2:** నర్సింహులపేట మండలంలోని బాసుతండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుగా దాసుతండాకు చెందిన గుగులోతు వీరన్నను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచి గుగులోతు క్రాంతి శ్రీనివాస్, ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెసు కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షుడు జినుకల రమేష్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన సమావేశంలో వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ కృషి తో గ్రామంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచి, కార్యకర్తల సూచనల ప్రకారం పార్టీ అమలు చేసే కార్యక్రమాలు అమలు చేసే దిశగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

# చంద్రు తండాలో ఘనంగా వివాహ వేడుకలు నూతన దంపతులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్



**వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వచనాలు అందించిన కాంగ్రెస్ నాయకుడు సమ్మయ్య గౌడ్**

**నూతన దంపతుల జీవితానికి**

**శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాప్రతినిధులు, గ్రామ యువత**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 2:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామ పరిధిలోని చంద్రు తండాలో జరిగిన వివాహ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బానోత్ కైక బిక్ష(లేటు) దంపతుల కుమారుడు గణేష్, వధువు స్రవంతితో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల



సమక్షంలో ఈ వివాహ మహోత్సవం ఎంతో వైభవంగా సాగింది. ఈ శుభకార్యానికి గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆప్యాయంగా అభినందించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండి నూరేళ్లు నిలవాలని ఆకాంక్షించారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి మీద ఉండాలని కోరుతూ వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి, అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ,"వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల మధ్య బంధాన్ని మరింత బలపరచే పవిత్ర సంధి. గణేష్ మరియు స్రవంతి జీవితంలో పరస్పర గౌరవం, ప్రేమ, నమ్మకం ఎల్లప్పుడూ ఉండాలి. సమాజంలో మంచి విలువలను నిలబెట్టే కుటుంబంగా ఎదగాలని, పెద్దలను గౌరవిస్తూ, చిన్నవారికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను. గ్రామ అభివృద్ధి కూడా ఇలాంటి ఐక్యతతోనే సాధ్యమవుతుంది" అని అన్నారు. సమ్మి గౌడ్ వెంట భూక్య శ్రీనివాస్ నాయక్, బానోత్ అశోక్ నాయక్, లకావత్ మనోజ్ కుమార్, మాలోత్ భాస్కర్, భానోత్ రాజు, గూగుల్ లింగా, భూక్య భాస్కర్, చంద్రు తండా యువతతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

# ఎండల మధ్య ప్రజలకు చల్లని నీడ పార్వతమ్మగూడెంలో చలివేంద్రం ప్రారంభం

**● సర్పంచ్ ఎదళ్ళ పూలమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహణ**


**● ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రమేష్ బాబు హాజరు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 2:** నెల్లికుదురు మండలం పార్వతమ్మగూడెం గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం సర్పంచ్ ఎదళ్ళ పూలమ్మ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి. హెచ్. రమేష్ బాబు చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎండల కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో సేవామూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ జెల్ల యాకయ్య, వార్డు సభ్యులు మట్ట వెంకట్ రెడ్డి, తోట యాకయ్య, సగం రవి, కనుకుంట్ల సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ కుమార్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 4, నుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ


**• జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**



**తొలిఅక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 2:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై జిల్లా స్థాయితో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయి (ఆర్డీఓ కార్యాలయాలలో) కూడా నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోనీ మహబూబాబాద్ డివిజన్ (మహబూబాబాద్ పట్టణం) తొర్రూరు డివిజన్ (తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో) ఇకపైన ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా మరియు ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అన్ని డివిజనల్ స్థాయి విభాగాల డివిజనల్ అధికారులు పాల్గొంటరని తెలిపారు.కావున సంబంధిత డివిజన్, మండలల ప్రజలు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులను వారి సమీపంలో గల రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డిఓ ) కార్యాలయములలో కూడా సమర్పించ వచ్చునని మరియు తగు రసీదు ను పొందవచ్చునని కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వ్యక్తి మృతికి కారణమైన రైస్ మిల్ యాజమాన్యం మీద తక్షణమే చర్యలు తీసుకోవాలి

**• మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి నుండి కూడ తొలగించాలి: బండారి స్వప్న రాము**



**తొలి అక్షరం/వలిగొండ, మే 2:** పులిగిల్ల గ్రామంలో ఏప్రిల్ 30 తారీకు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో రైస్ మిల్లులో పనిచేసే ముగ్గురు వలస కార్మికులు గన్ని బ్యాగులను ఎత్తే హైడ్రాలిక్ ను రిపేర్ చేసే క్రమం లో అది ఒక్కసారిగా కిందకు రావడం తో కృష్ణ అనే కార్మికుడు అక్కడికక్కేడే మృతి చెందా డు మిగిలిన కార్మికులు తృటిలో చావు నుండి తప్పించుకున్నారు ఈ ప్రమాదంలో యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా కనీసం చుట్టుపక్కల వారికీ కూడ తెలియ చేయకుండా సాక్ష్యాలు తారుమారు చేసే ప్రయత్నం చేసి శవాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తరలించిన యాజమాన్యం మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని పులిగిల్ల సర్పంచ్ కంటెస్టెంట్ బండారి స్వప్న రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు అలాగే తనకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవిని అడ్డుపెట్టుకొని రాజకీయ నాయకుల అండదండలతో చట్ట వ్యతిరేకంగా మిల్లును నడిపిస్తూ వ్యక్తి మృతికి కారణం అయినా హనుమాన్ బిన్నీ మోడ్రెన్ రైస్ మిల్ యజమానిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి నుండి కూడ తొలగించాలని గౌరవ మీూా ని డిమాండ్ చేసారు

# రంగాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/కొడకండ్ల మే 02:** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కొడకండ్ల మండలం రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నికను ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా జలగం సోమయ్య మరియు మహిళా అధ్యక్షురాలిగా దూదిమెట్ల సంధ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మరియు గ్రామస్తులు నూతనంగా ఎన్నికైన నాయకులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ:కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలని వారు పిలుపునిచ్చారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్టేట్ రెండో ర్యాంకర్ పొన్నాల వరుణ్‌ను సన్మానించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్






**తొలి అక్షరం/నెక్కొండ మే 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజర పల్లి గ్రామం పొన్నాల నర్సిరెడ్డి మరియు అనూష ల ప్రధమ పుత్రుడైన పొన్నాల వరుణ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో స్టేట్ రెండో ర్యాంకును సాధించడం జరిగింది..468/470 మార్కులను సాధించడం జరిగింది. బంజరపల్లి సర్పంచి భూక్య రమేష్ రాథోడ్ సర్పంచ్ మాట్లాడుతూ బంజరపల్లి గ్రామాన్ని రాష్ట్రశీలో గుర్తింపు తీసుకువచ్చినందుకుగాను ,రెండో ర్యాంకు సాధించినందుకు వరుణ్ న్ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛ0ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుజాత రాజు, మౌనిక రాజ్ కుమార్, పొన్నాల స్వామి,నాగరాజు, రాజు రవి రవీందర్ ఎల్లయ్య మరియు భాస్కర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కమ్యూనిస్టులు మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారు

**సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు**



**తొలి అక్షరం/రామన్నపేట మే 2:** పల్లివాడ గ్రామంలో సిపిఎం నాయకుడు బైక్ అని నరసింహ స్థూపావిష్కరణ సంతాప సభ**బహిరంగ సభకు భారీగా హాజరైన జనం: అలరించిన ప్రజానాట్యమండలి బహుజన కళారూపం** కమ్యూనిస్టులు మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. పల్లివాడ సిపిఎం సీనియర్ నాయకుడు బైకాని నరసింహ స్మారక స్తూపావిష్కరణ, సంతాప సభ గ్రామపంచాయతీ సెంటర్లో నిర్వహించడం జరిగింది. గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలు నిర్వహించి సమాజ అభ్యున్నతి కోరుకున్న కమ్యూనిస్టులను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. బైకాని నరసింహ చిన్నతనం నుండి ఉన్నత భావాలతో సిపిఎం చేసే ప్రజా పోరాటాల్లో మమేకమవుతూ గ్రామ ప్రజల మనసులో చెదరని ముద్ర వేసుకున్నారని తన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతూ రోజు రోజుకు ధరలు పెంచుతున్నాయని సామాన్య పేదలు జీవించే పరిస్థితి లేదని అన్నారు. ఎన్నికలను పెట్టుబడిగా మార్చుకొని డబ్బున్నవారే రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి ప్రజాస్వామిక వ్యవస్థని అపహాస్యం చేస్తున్నారని. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందకుండా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయి పేదరికానికి సూచికగా మారుతుందని. ప్రజా వ్యతిరేక విధానాలపై బైకాన్ని నరసింహ సిపిఎం చేసే ప్రజా పోరాటాల్లో మమేకమవుతూ సమ సమాజం నిర్మాణం కావాలని కోరుకున్నారు ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే బైకాని నరసింహకు మనమిచ్చే ఘన నివ్వాలి అని అన్నారు.**పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి జహంగీర్**అనేకమంది పేదలకు నాణ్యమైన వైద్యం అందక వైద్య చికిత్సలు చేయించుకోవడానికి డబ్బులు లేక ప్రాణాలు వదులుతున్నారని పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం డి జహంగీర్ అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన సిపిఎం నాయకుడు బైకాని నర్సింహా మెరుగైన వైద్యం చేయించుకోలేక సకాలంలో నాణ్యమైన వైద్యం అందక మరణించడం జరిగిందని ఇలా అనేకమంది మరణిస్తున్నారని ప్రభుత్వాలు దీనిపై చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు అందిస్తే పేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు.**అలరించిన ప్రజానాట్యమండలి బహుజనకళారూపం గోసంగి వేషం** సిపిఎం నాయకుడు బై కానీ నరసింహ సంతాప సభ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు బహుజన కళారూపం గోసంగి వేషంతో అలరించడం జరిగింది. సమాజంలో ఉన్న కుల వ్యవస్థ అంటరాని తనంపై అందర్నీ ఆలోచించే విధంగారచయిత బండి సత్తన్న రాసిన కళా రూపాన్ని గడ్డం పాండురంగం జామాబావంతుడు వేషాధారణలో ప్రదర్శించడం జరిగింది. ప్రజానాట్యమండలి కళాకారులు అమరవీరుల గీతాలాపనతో ఆటపాట తో ధూమ్ ధామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం,జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు పల్లివాడ సర్పంచ్ కంబంపాటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ కల్లూరి నగేష్, గ్రామ శాఖ కార్యదర్శి,ఉప సర్పంచ్ పావిరాల మత్యగిరి,జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు జంపాల అండాలు, కందుల హనుమతు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివ కుమార్, ఈర్లపల్లి ముత్యాలు నాయకులు తోలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, గ్రామ నాయకులు జనపాల లక్ష్మణ్, దండిగ నర్సింహా,గట్టు ఉపేందర్,కుటుంబ సభ్యులు బైకాని నర్మద,గణేష్, అప్పం సురేందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అజ్మీర మంగ్య నాయక్ తండా సర్పంచ్ మాలోత్ వెంకట్ నాయక్.



**తొలి అక్షరం/నెక్కొండ మే 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య నాయక్ తండా లోనూతన వధువరులను ఆశీర్వదించిన అజ్మీర్ మంగ్య నాయక్ తండ సర్పంచ్ మాలోత్ వెంకట్ బి ఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ప్రవీణ్, లంబాడ ఐక్యవేదిక( లైవ్) అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, ఉపసర్పంచ్ సుమన్ బి ఆర్ఎస్ నాయకులు రవి,హాటు, భంగి నాయక్ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి సోసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, అనుముల శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తకొండ రాజు, బోద ప్రవీణ్ సీఈఓ కడారి విరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు

**తొలి అక్షరం/సింహాద్రిపురం మే 2 :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 2:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు చల్లా జయపాల్ రెడ్డి –శ్రావణి ల రేణు శ్రీ సారి ఫంక్షన్ కీ హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి దొడ్డ విజయ్ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి చల్లా రగోతం రెడ్డి చల్లా పాపి రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ మెట్టు నర్సింహ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి ముప్పా వెంకటశ్వర్లురెడ్డి గుంటుపల్లి ప్రభాకర్ రావు వజ్రాల శేఖర్ రెడ్డి బండి భాస్కర్ రెడ్డి దుగ్గి వెంకట్ రెడ్డి పడాల శేఖర్ రెడ్డి సంజీవ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- నెక్కొండ గ్రామ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్**





**తొలి అక్షరం/నెక్కొండ మే 2:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చాలా సంవత్సరాలుగా రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల కోరిక మేరకు ఒకటో వార్డులో గ్రామపంచాయతీ నిధులతో ఎల్లయ్య ఇంటి నుండి మహమ్మద్ నజీర్ ఇంటి వరకు సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ గ్రామ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి గార్లు. వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదు నూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి ,మల్లయ్య , కాంగ్రెస్ నాయకులు ఎస్కే షబ్బీర్, దుగ్గి వెంకటరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎండి అన్వర్, మౌటం కృష్ణంరాజు, యాట వినీత్, గుంటుపల్లి ప్రభాకర్ రావు, పొట్లపల్లి వీరస్వామి , నేతుల సారంగపాణి యాదవ్, తాళ్లపల్లి భాస్కర్, కాలనీవాసులు డింగరి పవన్ కుమార్, కోడూరు అశోక్ ,ఎండి బాబర్, జనగాం రాజు, రంజిత్, ఉల్లేరావు ప్రభాకర్ ,డింగరి యమనాచార్యులు, బొజ్జ ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

**ఎంబిబిఎస్ డాక్టర్‌గా ఈరని ప్రజ్ఞా వర్ధిని**

**డాక్టర్‌గా కాన్వకేషన్ పట్టా పుచ్చుకున్న ప్రజ్ఞ**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే02:** పేదరికం ఏ విధంగా చదువుకు అడ్డంకి కాదని, డాక్టర్ కావాలన్నా తన బలమైన కోరికను ఏ శక్తి నిలువరించలేదని, మనిషి తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదంటూ, కష్టపడి చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చని, కష్టేఫలి అన్న నిర్వచనానికి ప్రత్యక్ష రూపంగా నిలుస్తుంది గుర్రంపల్లి గ్రామానికి చెందిన ఈరని ప్రజ్ఞ వర్ధిని. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే అమితంగా ఇష్టపడి కష్టపడి చదివి గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని డాక్టర్ పట్టా అందుకుంది ఈరని ప్రజ్ఞ వర్ధిని. గుర్రంపల్లి గ్రామానికి చెందిన ఈరని చెన్నయ్య ఈరని నవనీత దంపతుల ముద్దుల కుమార్తె ప్రజ్ఞ వర్ధిని ఒకటి నుండి 5వ తరగతి వరకు స్థానిక ఠాగూర్ స్కూల్లో చదివి, 6 నుండి 10వ తరగతి వరకు గచ్చిబౌలిలోని జవహర్ నవోదయ విద్యాలయ సమితిలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్న అనంతరం హైదరాబాదులోని ఎస్సార్ ఇంటర్మీడియట్ కాలేజీలో తన బైపిసి ఇంటర్మీడియట్ చదువును పూర్తిచేసుకుని ఆ తదనంతరం గాంధీ మెడికల్ కళాశాలలో తన ఎంబీబీఎస్ వైద్య విద్యను పూర్తిచేసుకుని కళాశాల తరపున కాన్వకేషన్ పట్టాను అందుకున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన పట్టుదలతో శ్రమించి, చదువు పట్ల ప్రేమతో ఇష్టపడి, కష్టపడి తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి డాక్టర్ పట్టా పొందడంతో అటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఇటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజ్ఞ వర్ధినికి ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు. ఒక మంచి డాక్టర్ గా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని, ప్రజలకు అద్భుతమైన సేవలు అందించాలని, నాణ్యమైన వైద్యం ద్వారా ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. చిన్నతనం నుండి తన వెన్నంటి ఉండి తను చదువుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, తనకు బుద్ధి నేర్పిన గురువులకు డాక్టర్ పట్టా పుచ్చుకున్న ప్రజ్ఞా వర్ధిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# డీసీపీ పి.శోభన్ కుమార్‌ను కలిసిన తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), మే2:** సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటి) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) పి.శోభన్ కుమార్ ని 'తొలి అక్షరం' దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. చాలా ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరిగిన ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా పస్తం సైదులు డీసీపీ కి ఒక మొక్కను కానుకగా అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.గతంలో వీరిద్దరి మధ్య ఉన్న పరిచయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రస్తుత బాధ్యతల్లో శోభన్ కుమార్ సాధిస్తున్న విజయాల పట్ల సైదులు హర్షం వ్యక్తం చేశారు.

# డీఎస్పీగా పదోన్నతి పొందిన సీఐ మహేందర్ రెడ్డి

- ఎస్పీ శబరీష్ అభినందనలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే2:** మహబూబాబాద్ జిల్లాలో పోలీస్ శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది.జిల్లాలో సీఐగా విధులు నిర్వహిస్తున్న గట్ల మహేందర్ రెడ్డి పదోన్నతి పొంది డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. **కృతజ్ఞతలు తెలిపిన మహేందర్ రెడ్డి:** తన సర్వీస్ కాలంలో ఎస్పీ అందించిన ప్రోత్సాహం, అడుగడుగునా ఇచ్చిన మార్గదర్శకత్వం మరువలేనిదని ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.తనకు పదోన్నతి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. **నిబద్ధతతో పనిచేయాలి: ఎస్పీ డా. శబరీష్** పదోన్నతి పొందిన మహేందర్ రెడ్డిని ఎస్పీ శబరీష్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..కొత్త హోదాలో మరిన్ని సవాళ్లు ఉంటాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, సేవా భావం,ప్రజల పట్ల జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, ఉన్నత స్థానాలను అధిరోహించడమే ప్రతి అధికారి లక్ష్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# రవీంద్రభారతిలో షాద్‌నగర్ కళాకారుడు వడ్ల రమేశ్ చారి ప్రతిభా ప్రదర్శన

- ఆంజనేయుడు, రావణుడిగా అదరగొట్టిన రమేశ్ చారి
- వీంద్రభారతిలో షాద్‌నగర్ నటుడికి ఘన సత్కారం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 02:** తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న 99 రోజుల సాంస్కృతిక కళా ప్రదర్శనల్లో భాగంగా, షాద్‌నగర్ (చించోడ్)కు చెందిన రంగస్థల నటుడు వడ్ల రమేశ్ చారి తన ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

వరుసగా రెండు రోజులు రెండు భిన్న పాత్రల్లో ఆయన కనబరిచిన అభినయం కళాభిమానుల ప్రశంసలు పొందింది.ఏప్రిల్ 29న శ్రీ పంపన లక్ష్మీ దేవి, ముసలయ్య సాంస్కృతిక సేవా సంస్థ సమర్పణలో ప్రదర్శించిన 'శ్రీ గణపతి మహాత్మ్యం' నాటకంలో రమేశ్ చారి ఆంజనేయుడిగా కనిపించారు. రామసంకీర్తనలు, భక్తి భావంతో కూడిన ఆయన ప్రదర్శన నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఏప్రిల్ 30న నవజ్యోతి కళా మండలి, జడ్చర్ల వారిచే ప్రదర్శించబడిన 'మైరావణ' పౌరాణిక నాటకంలో ఆయన రావణ బ్రహ్మ పాత్రలో పవర్‌ఫుల్ డైలాగులతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. గంభీరమైన సంభాషణలు, పాత్రలోని ఆవేశం రవీంద్రభారతి ఆడిటోరియాన్ని దద్దరిల్లేలా చేశాయి.ఈ రెండు విభిన్న పాత్రల్లో రక్తి కట్టించినందుకు గాను, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ ఏనుగు నరసింహారెడ్డి రమేశ్ చారిని అభినందించి, సర్టిఫికేట్‌తో సత్కరించారు. పలువురు కళాకారులు, కళాపోషకులు ఆయనను అభినందించారు.




# మహిళల భద్రతకు షీటీమ్ భరోసా

- 24/7 అందుబాటులో రక్షణ కవచం: ఎస్సై సునంద
- కూలీల పని ప్రదేశాల్లో షీ టీమ్ సందడి
- గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు అవగాహన




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మే2:** మహిళల రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా జిల్లా పోలీస్ యంత్రాంగం సరికొత్త కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా షీ టీమ్ బృందం శనివారం కేసముద్రం మండల పరిధిలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించింది. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళల భద్రత, వేధింపుల నిరోధంపై మహిళలకు అవగాహన కల్పించారు. కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి, బిచ్చ తండా, సప్పిడి గుట్ట తండా (అమీనాపురం) గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్ళిన షీ టీమ్ సభ్యులు, అక్కడ సుమారు 550 మంది మహిళా కూలీలతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్సై సునంద మాట్లాడుతూ.. మహిళలు ఏ సమయంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా వేధింపులకు గురైతే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని కోరారు.బహిరంగ ప్రదేశాలు లేదా పని ప్రదేశాల్లో ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలపాలి అని కోరారు.మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని కూలీలకు వివరించారు. **కీలక హెల్ప్‌లైన్ నంబర్లు:** మహిళల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న నంబర్లను ఈ సందర్భంగా ప్రదర్శించారు: **మహబూబాబాద్ షీ టీమ్:** 87126 569350p **అత్యవసర సహాయం:** 100 / 112 **సైబర్ మోసాల ఫిర్యాదుకు:** 1930 గ్రామాల్లో మహిళలు ధైర్యంగా ఉండే వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు. గ్రామ సర్పం చులు, వార్డు సభ్యులు, షీ టీమ్ ఏఎస్ఐ సుధాకర్, సిబ్బంది అరుణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.




# షాద్‌నగర్‌లో పోలిమేరలో ఐమ్యాక్స్ వీధి దీపాలు




**తొలి అక్షరం/షాద్ నగర్,మే 02:** షాద్‌నగర్, మే 2: 1వ, 12వ, 13వ వార్డుల పోలిమేర ప్రాంతంలో ఐమ్యాక్స్ వీధి దీపాల ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్, 12వ వార్డు కౌన్సిలర్ కల్యాంకర్ దిలీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రజల సౌకర్యం, భద్రత కోసం మున్సిపాలిటీ మరో అభివృద్ధి కార్యాన్ని చేపట్టింది. రాత్రి చీకటి ఇబ్బందులను తొలగించేందుకు ఈ వీధి దీపాలు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు తెలిపారు.స్థానికులు ఈ మౌలిక సదుపాయంపై సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు.ఇది మీ న్యూస్ ఆర్టికల్‌ను సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా రీరైట్ చేసిన వెర్షన్. హెడ్‌లైన్, డేట్‌లైన్ సహా ప్రొఫెషనల్ టచ్ ఇచ్చాను.

